


# చీటి- DRAW OF LOTS

*దేవుని పరిశుద్ధ నామమునకు మహిమ కలుగును గాక!*

**మూల వాక్యము:**

**సామెతలు 16:33** చీట్లు ఒడిలో వేయబడును వాటి వలని తీర్పు యెహోవా వశము.

**చీటి దేవుడు నేర్పించిన క్రమము, శ్రేష్టమైన క్రమము.**

1. **ప్రాణంతో విడిచిపెట్టబడుటకు చీటి:**

   **లేవీ 16:8,10** అప్పుడు అహరోను యెహోవా పేరట ఒక చీటిని, విడిచిపెట్టే మేక పేరట ఒక చీటిని ఆ రెండు మేకల మీద రెండు చీట్లను వేయవలెను.

   ఏ మేక మీద విడిచిపెట్టుట అనే చీటి పడునో దానివలన ప్రాయశ్చిత్తము కలుగునట్లు, దానిని అరణ్యములో విడిచిపెట్టుటకై యెహోవా సన్నిధిని దానిని ప్రాణముతోనే ఉంచవలెను.

2. **వాగ్ధన దేశంలో స్వాస్థం కొరకు భాగము కొరకు చీటి:**

   **సంఖ్యా 34:13** మోషే ఇశ్రాయేలీయులతో మీరు చీట్ల చేత పొందబోవుచున్న దేశము ఇది. యెహోవా తొమ్మిది గోత్రములకును అర్ధగోత్రమునకును దీని నియ్యవలెనని ఆజ్ఞాపించెను;

3. **దోషిని కనుగొనుటకు చీటి:**

   **1 సమూయేలు 14:41** అప్పుడు సౌలు-ఇశ్రాయేలీయులకు దేవుడవైన యెహోవా, దోషిని కనుపరచుమని ప్రార్థింపగా సౌలు పేరటను యోనాతాను పేరటను చీటి పడెను గాని జనులు తప్పించుకొనిరి.

4. **సేవ విషయంలో వంతులకై చీటి:**

   **1 దిన 25:8** తాము చేయు సేవ విషయములో పిన్నయని, పెద్దయని, గురువని, శిష్యుడని భేదము లేకుండ వంతుల కొరకై చీట్లు వేసిరి.

5. **ఎవనిని బట్టి కీడు వచ్చిందో తెలుసుకొనుటకు చీటి:**

   **యోనా: 1:7** అంతలో ఓడ వారు ఎవనిని బట్టి ఇంత కీడు మనకు సంభవించినది తెలియుటకై మనము చీట్లు వేతము రండని యొకరితో ఒకరు చెప్పుకొని, చీట్లు వేయగా చీటి యోనా మీదికి వచ్చెను.




6. 12 వ అపోస్తలుని ఎన్నుకొనుటకు చీటి:

అ. కా. 1:26 అంతట వారు వీరిని గూర్చి చీట్లు వేయగా మత్తీయ పేరట చీటి వచ్చెను. గనుక అతడు పదునొకండుమంది అపొస్తలులతో కూడ లెక్కింపబడెను.

7. వివాదములు మాన్పుటకు చీటి:

సామెతలు 18:18 చీట్లు వేయుట చేత వివాదములు మానును అది పరాక్రమశాలులను సమాధానపరచును.

8. అంగీ కొరకు క్రీస్తు వస్త్రములు పంచుకొనుటకై చీటి:

కీర్తన 22:18 నా వస్త్రములు వారు పంచుకొనుచున్నారు. నా అంగీకొరకు చీట్లు వేయుచున్నారు.

అయితే ప్రజలు దేవుని బిడ్డలను వేధించుటకు చీట్లు వేస్తున్నారు...

యోబు 6:27 మీరు తండ్రిలేని వారిని కొనుటకై చీట్లు వేయుదురు, మీ స్నేహితుల మీద బేరము సాగింతురు.

యోవేలు 3:3 వారు నా జనులమీద చీట్లు వేసి, వేశ్యకు బదులుగా ఒక బాలుని ఇచ్చి ద్రాక్షారసము కొనుటకై యొక చిన్న దానిని ఇచ్చి త్రాగుచు వచ్చిరి గదా?

ముగింపు:

ఏదైనా విషయంలో మీరు నిర్ణయానికి రాలేకపోయినప్పుడు, దైవ సేవకుడు, ఆలోచన కర్తలు లేక ప్రార్థన పరులు సలహా ఇవ్వటానికి అందుబాటులో లేనప్పుడు అప్పుడు చీటి ద్వారా ప్రార్థించి నిర్ణయం తీసుకోవడం మంచిది. అలాగని నేను ఆత్మహత్య చేసుకోవాలా? వద్దా? అని చీటి వేసుకొని yes అని వచ్చింది అని ఆత్మహత్య చేసుకోకండి. ఏ అంశాలలో చీటి వేయాలో కూడ పైన వాక్యాధారం ఉంది. వాటిలో తప్ప మిగిలిన విషయాలలో చీటి వద్దు. లెంట్ లో మందిరములో ఎక్కువ మంది ఉంటారు కనుక పాటలకు, ప్రార్థనలకు, ప్రసంగాలకు Time Table లేక చీటి Best Option. దానిని చక్కగా అలవర్చుకోవడానికి పరిశుద్ధాత్మ దేవుడు సహాయం దయచేయును గాక!

ఆమేన్...! ఆమేన్...! ఆమేన్...!